**PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY**
**KRISHI VIGYAN KENDRA – MALYAL**

# "Kisan Mela cum Agriculture Exhibition on the occasion of National Farmers Day- 2024 as part of the CICR Special Project on Cotton under NFSM (2024-25)

KVK, Malyal organized **"Kisan Mela cum Agricultural Exhibition on the occasion of National Farmers Day- 2024"** as part of the CICR Special Project on Cotton**, "Targeting technologies to agro- ecological zones-Large scale demonstration of best practices to enhance cotton productivity''** under NFSM (2024-25) at KVK, Malyal premises on 23-12-2024. The programme started with inauguration of agricultural exhibition by Dr. Shaik N. Meera, Director of ICAR, ATARI (Zone – X), Hyderabad, Dr. B. Jamuna Rani, Director of Extension, PJTAU, Hyderabad and Dr. R. Uma Reddy, ADR, RARS, Warangal. Later the dignitaries visited all the stalls. Dr. N. Kishore Kumar, SMS (Extension) invited all the guests on to the dais. Dr. S. Malathi, Programme Coordinator, KVK, Malyal explained the significance of the programme, explained about, ICAR-CICR Special Project on cotton objectives. Few farmers who had taken up cotton under HDPS during 2024-25 shared their experiences with the technology and gave positive feedback.

Dr. Shaik N. Meera, Director of ICAR, ATARI (Zone – X), Hyderabad acted as Chief Guest for the programme. While addressing the gathering, he remarked that Mahabubabad farmers should give importance to the formation of FPO's and Cooperative societies to get collective enhanced benefits rather than smaller benefits through individualistic approach. Similarly young educated farmers from the district should start custom hiring centers for improving farm mechanization involving medium and heavy machinery, to address labour shortage. He requested the farmers to "think out of the box" and cultivate non conventional crops like, Avocado, Vanilla, Dragon fruit, Soap nut, etc,. Keeping in the view of the climatic conditions of Mahabubabad farmers should give importance for promoting sheep rearing and other novel and sustainable concepts.

Dr. B. Jamuna Rani, Director of Extension, PJTAU, Hyderabad addressed the gathering on significance of ***Kisan Diwas*** and reiterated that every year **National Farmers day** is being celebrated on 23$^{rd}$ December to recognize the role of farmers in our economy. She emphasized the importance of sustainable farming practices like, Natural farming, organic farming, use of eco -friendly agro inputs like microbial pesticides, organic based fertilizers. She also suggested farmers to adopt business mindset, focusing on profitability and market strategies to enhance the sustainability and success of their agricultural ventures.

Dr. R. Uma Reddy, Associate Director of Research, CTZ, RARS, Warangal remarked that farmers should aim at increasing their net income levels rather than mere yield levels and shall adopt sustainable agricultural practices for the well being of themselves and also Mother Earth.

Dr. G. Veeranna, Principal Scientist (Cotton), RARS, Warangal explained about concept of HDPS Cotton, sowing time, machine sowing through pneumatic planter, importance of timely application of growth regulator. Dr. G. Venkanna, Principal Scientist (Pl.Br), RARS, Warangal explained about tips for *Yasangi* rice cultivation for better yields., Sri A. Prashanth, Scientist, (Pl. Path) HRS, Malyal also explained about integrated pest management practices in Chilli.

In this programme, Dr. Rajanna, Programme Coordinator, KVK, Mamnoor, KVK Scientists - Dr. N. Kishore Kumar, SMS (Extension), Dr. E. Rambabu, SMS (Horticulture), Sri B. Kranthi Kumar, SMS (Crop Production), Department officers- Smt. M. Vijaya Nirmala, DAO, Mahabubabad, Sri J. Mariyanna, DHSO, Mahabubabad, Sri V. Vijay Chandra, ADA, Maripeda, A. Srinivasarao, ADA, Mahabubabad, 6 Mandal agricultural officers, 58 AEOs of Mahabubabad district, 02 young professionals of the project and 609 farmers/ farm women participated in the programme on this occasion.

On this occasion 33 stalls on different agriculture technologies and products were showcased for the benefit of participant farmers. Also, a brochure in Telugu "Adhika Sandratha Pratti tharuvatha veskodagina Aruthadi Pantalu" (Suitable ID crops subsequent to HDPS Cotton)" was released by the dignitaries. On this occasion of ***Kisan Diwas,*** few progressive farmers were felicitated by the dignitaries. Also Demonstration unit of Vermicompost, New Soil Testing Laboratory and a facility for Farmers field school was inaugurated by the Chief Guest Dr. Shaik N. Meera, Director of ICAR, ATARI (Zone – X), Hyderabad and other dignitaries.













PROF.JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY
KRISHI VIGYAN KENDRA - MALYAL, MAHABUBABAD DISTRICT
SPECIAL PROJECT ON COTTON
KISAN MELA CUM AGRICULTURAL EXHIBITION
NATIONAL FARMERS DAY


SPECIAL PROJECT ON COTTON
KISAN MELA CUM AGRICULTURAL EXHIBITION


KISAN MELA CUM AGRICULTURAL EXHIBITION


KISAN MELA CUM AGRICULTURAL EXHIBITION




Galaxy S22



సాక్షి
మహబూబాబాద్
మంగళవారం । 24 । డిసెంబర్ । 2024

# శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ ప్రదర్శన



కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనకు హాజరైన రైతులు

- భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ షేక్.ఎస్.మీరా
- మల్యాల కేవీకేలో ఘనంగా కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శన

**మహబూబాబాద్ రూరల్ :** రైతులు వ్యవసాయంలో యాంత్రీకరణ పాటిస్తూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి (హైదరాబాద్ అటారీ జోన్ 10) డైరెక్టర్ డాక్టర్ షేక్.ఎస్.మీరా అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం మహబూబాబాద్ మండలంలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. మొదట కేవీకేలో మట్టి పరీక్ష కేంద్రం, సమీకృత వ్యవసాయ పాఠశాల కేంద్రం, వర్మి కంపోస్టు ప్రదర్శనశాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మీరా మాట్లాడారు. ప్రస్తుతం వరి, పత్తి, మిరప, మొక్కజొన్నతో పాటు ఇటీవల ఆయిల్ పామ్ సాగుపై కూడా రైతులు దృష్టి కనబరుస్తున్నారని, ఇది శుభపరిణామమని పేర్కొన్నారు. రైతులకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అవసరమైన సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పీజేటీఎస్ఏయూ విస్తరణ సంచాలకురాలు జమునారాణి, వరంగల్ ఆర్ఏఆర్ఎస్ సహ పరిశోధన సంచాలకుడు ఉమారెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్టులు వెంకన్న, వీరన్న, రాజన్న, మల్యాల కేవీకే సమన్వయకర్త ఎస్.మాలతి, శాస్త్రవేత్తలు కిశోర్ కుమార్, రాంబాబు, క్రాంతికుమార్, అభ్యుదయ రైతులు వల్లూరి కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, యాదగిరి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు విజయనిర్మల, మరియన్న, మల్యాల హెచ్ఆర్ఎస్ శాస్త్రవేత్త ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

# వాతావరణ అనుకూల పంటలు సాగు చేయాలి




కిసాన్ మేళాలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, రైతులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 23 : రైతులు వాతావరణ పరిస్థితులకు అనుకూల పంటలను సాగు చేయాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకులు డాక్టర్ ఉమారెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఇక్కడ మట్టి పరీక్ష కేంద్రం, సమీకృత వ్యవసాయపాఠశాల కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాల వైపు దృష్టిసారించాలన్నారు. సరైన సస్యరక్షణ చర్యలు యాంత్రీకరణ వైపు సాగుతూ పంటలను సాగుచేయాలన్నారు. శాస్త్రవేత్తలు రైతులకు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని నూతన పద్ధతులతో ముందుకుపోవాలని తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త మాలతి, డాక్టర్ వీరన్న, విజయనిర్మల, మరియన్న, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఈనాడు
మహబూబాబాద్
మంగళవారం డిసెంబరు 24, 2024 5

# విలువ ఆధారిత వ్యవసాయోత్పత్తులతో ఆదాయం



కిసాన్‌మేళాలో ప్రసంగిస్తున్న షేక్ ఎస్ మీరా

**మానుకోట, న్యూస్ టుడే:** విలువ ఆధారిత వ్యవసాయోత్పత్తుల సాగుపై రైతులు సమష్టిగా దృష్టి సారించాలని.. దీనివల్ల తక్కువ వ్యయంతో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని భారత వ్యవసాయ పరిశోధన మండలి, అటారీ జోన్-10 డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎస్ మీరా సూచించారు. సోమవారం మల్యాల కేవీకేలో జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. జిల్లా రైతులు సమీకృత వ్యవసాయాన్ని అనుసరించాలన్నారు. బయో రిసోర్సు సెంటర్లను ఏర్పాటు చేసే ఆస్కారం ఉందన్నారు.

## ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దుతాం

మల్యాల కేవీకే అవసరాలను తీర్చేలా నూతన మార్పులు చేపట్టేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆదర్శ కేవీకేగా తీర్చిదిద్దుతామని షేక్ ఎస్ మీరా హామీ ఇచ్చారు. కేవీకేలో ఆధునికంగా పునరుద్ధరించిన భూసార పరీక్షా కేంద్రం, రైతు శిక్షణ పాఠశాల, వర్మీకంపోస్టు ప్రదర్శనశాలను ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకురాలు డాక్టర్ బి.జమునారాణి మాట్లాడుతూ రసాయనాలు, పురుగుమందుల వాడకానికి స్వస్తి చెప్పి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు వల్ల ప్రయోజనాలను వరంగల్ ఆర్ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త జి. వీరన్న వివరించారు. ప్రకృతి సేద్యం చేస్తున్న కల్వల రైతు దామోదర్‌రెడ్డితో పాటుగా పలువురు అభ్యుదయ, సేంద్రియ సాగు రైతులను సన్మానించారు. అభ్యుదయ రైతు కృష్ణారెడ్డి మాట్లాడుతూ జన్నారెడ్డి రఘోత్తమరెడ్డి విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో మల్యాల, మామునూరు కేవీకే కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ మాలతి, డాక్టర్ రాజన్న, వరంగల్ ఆర్ఏఆర్ఎస్ సహ పరిశోధన సంచాలకుడు డాక్టర్ ఆర్.ఉమారెడ్డి, వరి విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, జిల్లా వ్యవసాయాధికారిణి విజయ నిర్మల, ఉద్యాన శాఖ అధికారి మరియన్న, ఆయిల్ ఫెడ్ రాష్ట్ర సభ్యుడు వల్లూరి కృష్ణారెడ్డి, కేవీకే, జేవీఆర్ హెచ్ఆర్ఎస్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వ్యవసాయ ప్రదర్శన

మల్యాల కేవీకేలో కిసాన్‌మేళా పురస్కరించుకొని నిర్వహించిన వ్యవసాయ ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది. స్టాళ్లలో వివిధ అంశాలపై ఏర్పాటుచేసిన ప్రదర్శనలను అలాగే యంత్రాలను రైతులు ఆసక్తిగా తిలకించి వివరాలు తెలుసుకున్నారు.

www.andhrajyothy.com
వెల (Price) : Rs. 6.50
వరంగల్
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సంపుటి (Volume) : 22
సంచిక (Issue) : 266
మంగళవారం | 24-12-2024
పేజీలు: 14
శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, మార్గశిరమాసం, బహుళపక్షం; తిథి: నవమి రా. 7.53 తదుపరి దశమి; వర్జ్యం: రా.9.18-11.07; దుర్ముహూర్తం: ఉ.8.57-9.41, రా.10.00-10.51; అమృతఘడియలు: తె.ఉ.7.18; రాహుకాలం: మ.3.00-4.30,

# అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలి

- రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల వైపు దృష్టి సారించాలి
- అటారి డైరెక్టర్ జోన్-10 షేక్‌మీరా
- మల్యాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



జాతీయ రైతు దినోత్సవంలో రైతులను సన్మానిస్తున్న షేక్‌మీరా, మాలతి

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు రైతులు కృషి చేయాలని అటారి డైరెక్టర్ జోన్-10 షేక్ మీరా సూచించారు. మహబూబాబాద్ మండలం మల్యాలలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మట్టి పరీక్ష కేంద్రం, సమీకృత వ్యవసాయ పాఠశాల కేంద్రాన్ని ప్రాంతీయ పీజేటీఏయూ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ జమునరాణి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మధ్య తెలంగాణ సహా పరిశోధన సంచాలకుడు ఆర్.ఉమారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీరా మాట్లాడుతూ వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధంగా వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల వైపు దృష్టి సారించాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసుకోవాలని, యాంత్రీకరణ వైపు రైతులు దృష్టిసారించి మంచి దిగుబడులు సాధించాలన్నారు. యువశాస్త్రవేత్తలు అన్నివేళలా రైతులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

తెలంగాణ సహ పరిశోధన సంచాలకుడు ఆర్.ఉమారెడి మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలని, పంట మార్పిడి చేయాలని, సమీకృత వ్యవసాయం మంచి నాణ్యమైన రకాలను సాగు చేసి అధిక దిగుబడి పొందాలన్నారు. టీజేటీఎస్ఏయూ డీఈ జమునరాణి మాట్లాడుతూ రైతులు కష్టం వల్లే దేశంలో ఆహారభద్రత ఉందని తెలిపారు. ప్రిన్సిపల్ సైంటిస్టు వెంకన్న మాట్లాడుతూ యాసంగిలో సాగుచేసే వరిరకాల వివరాలను వివరించారు. అంతేకాకుండా అధిక సాంద్రతతో పత్తి సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే పరిశోధన స్థానం సమన్వయకర్త మాలతి, ప్రిన్సిపల్ సైంటిస్టు వీరన్న, శాస్త్రవేత్తలు ఎస్.కిశోర్‌కుమార్, రాంబాబు, క్రాంతికుమార్‌తో పాటు జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల, ఉద్యానవన అధికారి మరియన్నతో పాటు మహబూబాబాద్, మరిపెడ ఏడీఏలు శ్రీనివాసరావు, విజయచంద్ర, రైతులు గోపాల్‌రెడ్డి, యాదగిరి, కృష్ణారెడ్డి, మహిళా రైతులు పాల్గొన్నారు.

# మల్యాలలో ఘనంగా కిసాన్ మేళ



**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్23,(ప్రభాతవార్త):** మహబూబాబాద్ మండలంలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం కిసాన్‌మేళను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ అటారి డైరెక్టర్ షేక్ మీరా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్యాల కెవికె సమన్వయ కర్త డాక్టర్ మాలతి ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటలను పండిస్తున్న రైతులను కొనియాడారు. అలాగే అధిక సాంద్రత ప్రత్తిలో రైతులు గోపాల్‌రెడ్డి, యాదగిరిలను కొనియాడారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను సాగుచేసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధంగా వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలవైపు దృష్టి సారించాలన్నారు. సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. యువ శాస్త్రవేత్తలు అన్ని వేళలో తోడుంటారని రైతులు ముందుకు వచ్చి నూతన టెక్నాలజిని అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం శాస్త్రవేత్త వెంకన్న యాసంగిలో సాగు చేసిన వరి రకాలు, యాజమాన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్త వీరన్న తక్కువ విస్తీర్ణంలో అధిక మొక్కలు, అధిక దిగుబడి, రెండవ పంటగా పెసర, మినుము, నూనెగింజల పంటలను వెసుకోవచ్చని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, డిహెచ్‌ఎస్‌వో మరియన్న ఆయిల్‌ఫామ్ పెంపకం, కూరగాయలు, వాణిజ్య పంటల గురించి వివరించారు. శాస్త్రవేత్త ప్రశాంత్ మామిడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

–ఉత్తమ రైతు అవార్డు గ్రహీత వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ: అధిక సాంద్రత వలన కలిగే లాభాలు, ఆయిల్‌ఫామ్ గురించి వివరించారు. జిల్లాలో మిర్చి అధికంగా పంట పండిస్తున్నందున మిర్చి తోట అడుగులో జనుము చల్లుకోవాలన్నారు. క్రిమిసంహారక మందులు వరి పొలంలో జిలుగు చల్లుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలను సాగు చేసుకోవచ్చున్నారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ తోటలకు కోతుల, దొంగల బెడద ఉండదన్నారు. అనంతరం వల్లూరి కృష్ణారెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిజెటిఎయు డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ జమునా రాణి, డాక్టర్ ఆర్ ఉమారెడ్డి, శాస్త్రవేత్తలు కిషోర్ కుమార్, రాంబాబు, క్రాంతికుమార్, మహబూబాబాద్ ఎడిఎ శ్రీనివాస్, విజయ్ చంద్ర, మహబూబాబాద్ ఏవో తిరుపతిరెడ్డి, వివిధ మండలాల ఏవోలు, ఏఈవో, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.